

భారత జాగృతి రంగారెడ్డి జిల్లా విద్యార్థి విభాగం నాయకుడు మునుకుంట్ల నవీన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న భారత జాగృతి జాతీయ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత. చిత్రంలో జాగృతి ఉపాధ్యక్షులు దాస్యం విజయ్‌భాస్కర్, వరలక్ష్మి, నాయకులు నర్సింహ రాజు, రాజ్‌కుమార్, విక్కి, వైష్ణవ్, బాలకృష్ణ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కుమార్ తదితరులు. – ఎల్బీనగర్, జనవరి 3



సంచివాలయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న చుక్కల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ వేణుకుమార్ చుక్కల, శ్రీమాత అన్నపూర్ణేశ్వర అన్నదాన ట్రస్ట్ చైర్మన్ డి.భగవాన్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, చరణ్, చందు తదితరులు – చంపాపేట, జనవరి 3



ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహానికి రూ.40వేల విరాళాన్ని అందజేస్తున్న గోపిరెడ్డి మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గోపిరెడ్డి సంజీవరెడ్డి. చిత్రంలో గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్, తుమ్మలపల్లి రాజేశ్‌రెడ్డి, అండాలు తదితరులు ఉన్నారు. – ఆర్కేపురం, జనవరి 3



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించిన తెలంగాణ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ – ఎల్బీనగర్, జనవరి 3



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గాంధీ భవన్‌లో మీర్‌పేట్ తిరుమలహిల్స్‌కు చెందిన సీనియర్ నాయకులు మొహినుద్దీన్‌కు ది లీడర్ అవార్డును అందజేశారు.

## వీధి దీపాలకు మరమ్మతులు చేయండి

ఎల్బీనగర్, జనవరి 3: జీహెచ్‌ఎంసీలో వీధి దీపాలను మరమ్మతులు చేసే కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో విధులు నిర్వహించడం లేదని, దీంతో వీధి దీపాలు వెలుగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ కోరారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ ఈఈ పున్నా నాయక్‌ను కలిసి కార్మికుల సమస్యలతో పాటు ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.



మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో కార్పొరేటర్ రవినాయక్ అయ్యప్ప స్వామి ఏర్పాటు చేసిన మహాపడి పూజకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, కార్పొరేటర్లు సిద్దాల లావణ్యా బీరప్ప, భూపాల్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, బీఆర్‌ఎస్ నాయకులు కామేశ్ రెడ్డి, దిండు భూపేశ్ గౌడ్, శ్రీను నాయక్, రాజు, అనిల్ స్వామి తదితరులు – బడంగ్‌పేట, జనవరి 3



మహేశ్వరం మండల పరిధిలోని పెండ్యాలలో అయప్ప మహాపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండుయాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, సర్పంచ్‌లు తదితరులు – మహేశ్వరం, జనవరి 3

## హత్య కేసులో మూడేండ్ల జైలు శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జనవరి 3(నమస్తే తెలంగాణ): స్నేహితుడిని హత్య చేసిన నిందితుడు బల్మికి నవీన్‌కుమార్(32)కు మూడేండ్ల జైలుశిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి భవాని చంద్ర తీర్పునిచ్చారు. అదనపు పీపీ కస్తూరి కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నంకు చెందిన నవీన్‌కుమార్, మృతుడు సుదర్శన్ స్నేహితులు సెప్టెంబర్ 2, 2018న మద్యం తాగడానికి నవీన్ రూ.160 సుదర్శన్‌కు ఇచ్చి మద్యం తీసుకురావాలని కోరగా డబ్బులు తీసుకున్న సుదర్శన్ మద్యం తీసుకురాకుండా వెళ్లిపోయాడు. మరుసటి రోజు ఇబ్రహీంపట్నంలో వైన్స్‌వద్ద సుదర్శన్ కనిపించడంతో కోపంతో వెళ్లి దాడిచేశాడు. తీవ్రంగా గాయపడటంతో ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధృవీకరించారు. మృతుడి సోదరుడు ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు నిర్వహించి నిందితుడు నవీన్ కుమార్‌పై చార్జిషీట్ దాఖలు చేయగా సాక్షాధారాలను పరిశీలించిన న్యాయస్థానం శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

## డీసీఎంను ఢీకొని వ్యక్తి మృతి

మాదన్నపేట, జనవరి 3 : ఆగి ఉన్న డీసీఎంను ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌పేటకు చెందిన కొమరయ్య(33) మంగళవారం రాత్రి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిసల్‌బండ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న డీసీఎంను వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో అతడి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఆయన భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతునట్లు పోలీసులు తెలిపారు.

# సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

మన్సూరాబాద్, జనవరి 3: సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ, పూలే యువజన సంఘం ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మన్సూరాబాద్ డివిజన్ సహారాస్టేట్స్‌కాలనీ రెండో గేటు వద్ద సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, ముద్రబోయిన శ్రీనివాసరావు కార్యక్రమానికి వేర్వేరుగా హాజరై సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ.. మహిళలకు విద్యా దానం చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగు రాములు, పంజాల జైహింద్‌గౌడ్, చామకూర రాజు, టంగుటూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నాగోల్‌లోని సాయినగర్ కాలనీలో తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దవూర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.




సహారాస్టేట్స్‌కాలనీ రెండో గేటు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, తదితరులు



సరూర్‌నగర్ డివిజన్ అంబేద్కర్‌నగర్ కాలనీలోని నల్ల పోచమ్మ ఆలయ పునర్ నిర్మాణానికి రూ.1,50,000 అందజేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న సరూర్‌నగర్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి. చిత్రంలో కాలనీవాసులు ఎల్లయ్య యాదవ్, లోడి నర్సింహ గౌడ్, కడారి యాదయ్య యాదవ్, మల్లేశ్, రామచందర్, దుర్గయ్య, భాస్కర్‌రావు, ఏదుల యాదగిరి, మంచినీళ్ల సుదర్శన్, తాటికొండ రాఘేంద్రగుప్తా తదితరులు ఉన్నారు. – ఆర్కేపురం, జనవరి 3

### మీర్‌ఖాన్‌పేట్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో..

కందుకూరు, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. మీర్‌ఖాన్‌పేట్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండు నర్సింహ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్‌రెడ్డితో కలిసి ఆమె చిత్ర పటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు.



మీర్‌ఖాన్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన

మహేశ్వరం, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన నిర్వహిస్తున్నామని తాసీల్దార్ మహమూద్ అలీ తెలిపారు. బుధవారం పెద్దమ్మతండా, డబిల్‌గూడ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విద్యుత్ ఏఈ చక్రపాణితో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుగ్గని శంకర్, నీలామోహన్‌నాయక్, ఆర్ఐ పావని పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలి

కందుకూరు, జనవరి 3: ప్రజాపాలనలో తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ గోపాల్ తెలిపారు. సాయిరెడ్డిగూడ గ్రామంలో గ్రామ సభను నిర్వహించిన అనంతరం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కరోనా సమయంలో తమ గ్రామానికి నడుస్తున్న బస్సును రద్దు చేశారని.. వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. సర్పంచ్ మహేశ్, రమేశ్, శ్రీనివాస్, రామకృష్ణ, వార్డు మెంబర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.